ప్రజావాణికి 29 ఫిర్యాదులు

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 19: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ కోరారు. జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన మొత్తం 29 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జేఎల్. హరిప్రియకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించినట్లు కలెక్టర్ తెలిపారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా క్లయింట్లు షెడ్యూల్‌లో వివరించిన ఆస్తులను దిగువ షెడ్యూల్‌లో తెలిపిన సంబంధిత ఆస్తుల ఏకైక మరియు పూర్తి యజమానులు మరియు శాంతియుత స్వాధీనదారులుగా క్లెయిమ్ చేయబడుతున్న a) శ్రీ ఎన్నం వినయ్ కుమార్ రెడ్డి తండ్రి ఎన్నం రఘుపతి రెడ్డి, వయస్సు సుమారు 39 సంవత్సరాలు, నివాసం: 1-19/ఎ, సంగెం గ్రామం, కేశంపేట మండలం, రంగారెడ్డి (గతంలో మహబూబ్‌నగర్ పార్ట్) జిల్లా, తెలంగాణ, b) శ్రీ పుట్టల జంగయ్య తండ్రి మల్లయ్య, వయస్సు సుమారు 56 సంవత్సరాలు, నివాసం: 8-80, ఈశ్వరమ్మ కాలనీ, బాలానగర్, మహబూబ్‌నగర్, తెలంగాణ మరియు c) శ్రీ ఉల్కుందకరు నర్సింలు తండ్రి బలరాం, వయస్సు సుమారు 52 సంవత్సరాలు, నివాసం: 3-156, బాలానగర్, మహబూబ్‌నగర్, తెలంగాణ వారి నుండి కొనుగోలు చేయుటకు ఉద్దేశిస్తున్నారు.

ఆస్తిలో ఎవరైనా వ్యక్తి/లు ఏదేని హక్కు, టైటిల్, అభ్యంతరం,క్లెయిమ్‌లు లేదా ఏదేని స్వభావం కలిగిన ప్రయోజనం కలిగి ఉంటే, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 10 (పది)రోజులలోగా దాని యొక్క డాక్యుమెంటరీ రుజువుతో దిగువ సంతకందారుకు తెలియజేయవల్సిందిగా ఇందుమూలముగా కోరబడుతున్నారు. సదరు కాలవ్యవధి తర్వాత షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఏ విధమైన క్లెయిమ్ అనుమతించబడదు.

షెడ్యూల్

శ్రీ ఎన్నం వినయ్ కుమార్ రెడ్డి ఆస్తి

సంగెం గ్రామం, కేశంపేట్ మండలం, రంగారెడ్డి (గతంలో మహబూబ్‌నగర్ పార్ట్) జిల్లా, తెలంగాణ వద్ద గల సర్వే నెం.89/ఆ3/1 (ఎక.1-25 గుంటలు), 89/ఆ3/2 (ఎక.1-25 గుంటలు), 89/ఆ/1/1 (ఎక.0-30 గుంటలు) మరియు 89/ఆ/1/2 (ఎక.0.30 గుంటలు) లో ఎక.4-30 గుంటలు విస్తీర్ణం భూమి యావత్తు, సరిహద్దులు:

దిక్కులు	సరిహద్దులు
ఉత్తరం	సర్వే నెం.90లో పి.సువర్ణ భూమి
దక్షిణం	కొత్తపేట్ నుండి సంగెం రోడ్
తూర్పు	ఎలక్ట్రిసిటీ (కరెంట్) సబ్‌స్టేషన్ మరియు వై.నారాయణ రెడ్డి మరియు అతని కొడుకుల భూములు
పడమర	సర్వే నెం.89/పార్ట్‌లో జంగయ్య మరియు నర్సింలు భూమి

శ్రీ పుట్టల జంగయ్య మరియు శ్రీ నరసింహులు ఆస్తి

సంగెం గ్రామం, కేశంపేట్ మండలం, రంగారెడ్డి (గతంలో మహబూబ్‌నగర్ పార్ట్) జిల్లా, తెలంగాణ వద్ద గల, a) శ్రీ పుట్టల జంగయ్యకి చెందిన, సర్వే నెం.89/ఆ/2/3/1 (0-28 గుంటలు) మరియు 89/ఆ/2/3/2/2 (ఎక.0-01 గుంటలు) లో ఎక.0.29 గుంటలు, b) శ్రీ ఉల్కుందకరు నర్సింలుకు చెందిన, సర్వే నెం.89/ఆ/2/2/1 (0-28 గుంటలు) మరియు 89/ఆ/2/3/2/1 (ఎక.0-01 గుంటలు) లో ఎక.0-29 గుంటలు విస్తీర్ణం భూమి యావత్తు, సరిహద్దులు:

దిక్కులు	సరిహద్దులు
ఉత్తరం	సర్వే నెం.89లో పొరుగువారి (ఇతరుల) భూమి
దక్షిణం	షాద్‌నగర్ నుండి కొత్తపేట్ రోడ్
తూర్పు	సర్వే నెం.89లో వై.వినయ్ కుమార్ రెడ్డి భూమి
పడమర	సర్వే నెం.89లో జె.విజయ, శివానంద్ ప్లాట్స్ మరియు ఇతర భూమి

20-08-2024

సం/-

ఆర్. యల్లా రెడ్డి, ఆర్. వరలక్ష్మి,
M/s. యల్లా లీగల్, అడ్వకేట్స్
302, మా నివాస్, ప్లాట్ నం. 90/MIG, ఫేస్-II, ధర్మారెడ్డి కాలనీ, హైదర్‌నగర్, హైదరాబాద్ - 085,
Email:yellareddy@yellalegal.com; Mobile: 9246530551

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం, శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రావణ సౌరభాలు శీర్షికన హాస్య, సంగీత, నృత్య కార్యక్రమాన్ని రవీంద్రభారతిలో నిర్వహించారు. జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుదిబండి వెంకట్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెస్కో కంటెంట్ ఎడిటర్ జి.వల్లీశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై కళాకారులను సత్కరించారు. రామ్మోహన్ , కతక్ నృత్య గురువు అంజిబాబు, సినీనటి సంధ్యా, కావ్యరెడ్డి, రఘుశ్రీ ప్రసంగించారు. అనంతరం శ్రీవాణి నృత్య నికేతన్ విద్యార్థులు నృత్య గురువు రమవాణి నిర్వహణలో పలు శాస్త్రీయ నృత్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కన్వీనర్ రఘుశ్రీ, ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. **- రవీంద్రభారతి, ఆగస్టు 19:**

కోల్‌కత్తలోని ఆర్‌జీ కార్ మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థిని దారుణహత్యకు నిరసనగా గత పది రోజులుగా జూడాలు సమ్మె నిర్వహిస్తున్నారు. ఇంత దారుణానికి ఒడిగట్టిన నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని జూడాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కోఠిలోని ఉస్మానియా మెడికల్ కళాశాల మైదానంలో వినూత్న తరహాలో నిరసన తెలిపారు. జస్టిస్ ఆర్‌జీ కార్.. అనే ఆంగ్ల అక్షరాల తరహాలో నిలబడి జూడాలు నిరసన తెలిపారు. **- (సుల్తాన్‌బజార్,ఆగస్టు 19)**

గాంధీలో హాస్టల్ భవనాలు

బన్సీలాల్‌పేట, ఆగస్టు 19: వైద్య విద్యార్థుల కోసం నూతన హాస్టల్ భవనాల నిర్మాణాల కోసం స్థలాలను పరిశీలించేందుకు సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఇందిర, టీజీఎస్ఎంఐడీసీ ఇంజినీర్ల బృందం సందర్శించింది. నేషనల్ మెడికల్ కౌన్సిల్ 75 శాతం మంది విద్యార్థులకు తప్పనిసరిగా హాస్టల్ వసతి కల్పించాలన్న కొత్త నిబంధన విధించిందని, ఆ మేరకు గాంధీ వైద్య కళాశాలలో మూడు నూతన భవనాల నిర్మాణం కోసం వైద్య, ఆరోగ్య శాఖ రు.79.50 కోట్ల నిధులను మంజూరు చేసిందని, ఈ నెల 24న మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. అకాడమిక్ భవనం పైన అదనపు అంతస్తులు, ఫైర్ స్టేషన్ ప్రాంతంలో ఒక భవనం, ఆలుమ్ని భవనం పక్కన వాలీబాల్ మైదానంలో మరో భవనం నిర్మించాలని ఇంజినీర్లు ప్రతిపాదించారని ఆమె తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ కూడా ఆమోదం తెలిపిందన్నారు. ప్రస్తుతం 50 శాతం మంది విద్యార్థులకు మాత్రమే తాము హాస్టల్ వసతి కల్పిస్తున్నామని, నూతన భవనాలను నిర్మిస్తే అదనంగా మరో 30 శాతం విద్యార్థులకు వసతి కల్పించే అవకాశం ఉన్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఎంఎస్ఐడీసీ సీఈ దేవేందర్ కుమార్, ఎస్ఈ సురేందర్‌రెడ్డి, ఈఈ చలపతిరావు, డిప్యూటీ ఈఈ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ చీఫ్ ఇంజినీర్ దేవేంద్ర కుమార్, ఈఈ సురేందర్ రెడ్డి బృందంతో చర్చిస్తున్న ఓఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర కుమార్

24న ఉస్మానియా మెడికల్ కళాశాలలోనూ..

ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర కుమార్

సుల్తాన్‌బజార్, ఆగస్టు 19: ఉస్మానియా మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థుల సౌకర్యార్థం ఈ నెల 24న నూతన వసతి నిర్మాణ గృహాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర కుమార్ తెలిపారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉస్మానియా మెడికల్ కళాశాలలో ప్రస్తుతం ఉన్న వసతి గృహాలు శిథిలావస్థకు చేరుకున్న విషయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. వెంటనే స్పందించిన మంత్రి రూ.121.90 కోట్ల నిధులతో విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా వసతి గృహాలను నిర్మించేందుకు నిధులను మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ చీఫ్ ఇంజినీర్ దేవేంద్ర కుమార్, ఈఈ సురేందర్ రెడ్డి బృందం కళాశాలను సందర్శించి శంకుస్థాపన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ నెల 24న కోఠి లోని ఓఎంసీ ఆవరణలో మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

కూకట్‌పల్లి కోర్టు భవనం ఎదుట నిరసన తెలుపుతున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు

న్యాయవాదిపై దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 19 : న్యాయవాదిపై దాడిచేసి, అక్రమంగా నిర్బంధించిన పోలీసులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ద గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బోరబండ పీఎస్‌లో న్యాయవాదిపై పోలీసుల దాడిని నిరసిస్తూ... కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి కోర్టు సముదాయం వద్ద నిరసన తెలిపారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీస్ స్టేషన్లలో న్యాయవాదులకు మర్యాద, గౌరవాన్ని ఇవ్వాలని కోరారు. బాధితుల పక్షాన, న్యాయం కోసం వచ్చే న్యాయవాదులను అక్రమంగా నిర్బంధించడం తగదన్నారు. న్యాయవాదిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రమేశ్, నటరాజు, యాదయ్య, పాషా, శ్రీలత, అరుణ్‌కుమర్, సదాలక్ష్మి, ప్రవీన్, విజయ్‌కుమార్, రమేశ్, చంద్రమౌళి, నాగలక్ష్మి, పల్లివి, జ్యోత్స్నాదేవి, మహిపాల్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రదర్శనలోని చిత్రాలను తిలకిస్తున్న ప్రముఖులు

ఆకట్టుకున్న పెయింటింగ్ ఎగ్జిబిషన్

కొండాపూర్, ఆగస్టు 19: మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో సోమవారం 'ది షిఫ్టింగ్ ల్యాండ్‌స్కేప్ ఆఫ్ తెలంగాణ' పేరిట పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలోని చిత్రాలను ఆర్కియాలజీ డైరెక్టర్ భారతి హోలికేరి, ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కె.లక్ష్మి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ప్రకాశ్‌రెడ్డి, టూరిజం డైరెక్టర్ త్రిపాఠి, భాషా సంస్కృతి విభాగాల డైరెక్టర్ మామిడి హరికృష్ణతో కలిసి తిలకించి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శనలో 20 మంది తెలంగాణ, 15 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన చిత్రకారులు గీసిన 70 చిత్రాలను ప్రదర్శించారు. కాగా, ఈ ప్రదర్శన ఆగస్టు 25వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

వేడి నీరు పడి.. చిన్నారి మృతి

అక్షర (ఫైల్)

కుత్బుల్లాపూర్, ఆగస్టు 19: వేడి నీరు పైనపడటంతో గాయాలపాలైన మూడేండ్ల చిన్నారి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. పేట్ బషీరాబాద్ పీఎస్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం.. కొంపల్లి అశ్వినీకాలనీలో నివాసముంటున్న సురేశ్, మెట్క్యారతన్ దంపతుల కూతురు అక్షర(3). ఈ నెల 9న తన తల్లి మెట్క్యారతన్ చిన్నారికి స్నానం చేయించేందుకు బకెట్‌లో వేడి నీరు పోసింది. ఆ వేడి నీటి బకెట్, చిన్నారిని తీసుకొని బాత్‌రూమ్‌లోకి వెళ్లింది. అయితే, సబ్బు మరిచిపోవడంతో తల్లి బాత్‌రూమ్ నుంచి బయటకు వచ్చింది. బకెట్‌తో చిన్నారి ఆడుకోగా.. ప్రమాదవశాత్తు ఆ వేడి నీరు చిన్నారి ముఖం, కడుపుభాగంలో పడి కాలడంతో ఒక్కసారిగా ఏడ్చింది. తల్లి వెంటనే స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించగా.. తీవ్రంగా గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్నారి సోమవారం తెల్లవారుజామున మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఆటోడ్రైవర్ మృతి

హయత్‌నగర్, ఆగస్టు 19: ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేసన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆర్టీసీ హయత్‌నగర్ డిపో-1కు చెందిన బస్సు అనాజ్‌పూర్ నుంచి జేబీఎస్‌కు బయలుదేరింది. మార్గమధ్యలోని కోహెడ సమీపంలో వెళ్తుండగా పక్క నుంచి వచ్చిన ఓ ఆటో ఢీకొన్నది. ఆటో డ్రైవర్ జనార్దన్ (42) పైకి ఎగిరి ఆర్టీసీ బస్సు కింద పడటంతో పైనుంచి చక్రాలు వెళ్లాయి. ఈ ప్రమాదంలో అతడు అక్కడికి అక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సీప కేవీఎస్ శాస్త్రికి ఘన సన్మానం

సిటీబ్యూరో, ఆగస్టు 19 (నమస్తే తెలంగాణ): ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ కేవీఎస్ శాస్త్రిని ఘనంగా సన్మానించారు. సోమవారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆధ్వర్యంలో సత్కరించి అభినందించారు. సుదీర్ఘకాలంగా చార్టెర్డ్ అంకౌంటెంట్‌గా సేవలందిస్తున్న కేవీఎస్ గుర్తించి ఈ సత్కారం జరిగినట్లుగా ఐసీఏ పేర్కొంది. 53 ఏండ్ల కిందట చార్టెర్డ్ అకౌంటెంట్‌గా పనిచేయడం మొదలుపెట్టి.. నగరంలో సీనియర్ సీఏగా, ప్రముఖ ఆర్థిక రంగ నిపుణులలో ఒకరిగా శాస్త్రికి గుర్తింపు ఉన్నదని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం సీఏలు ముఖ్య భూమికను పోషిస్తున్నారని, ఎంతో మంది యువ సీఏలను తీర్చిదిద్దడంలో కేవీఎస్ శాస్త్రి విశేషంగా కృషి చేశారన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్; డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc (Agri), 10th, Inter, B.Sc (నర్సింగ్), GNM. 4 నెలల్లో పరీక్షలు Ph: 8866977112, 339.
NT-331669

BUSINESS OFFER

★మంచి రన్నింగ్‌లో ఉన్న Biscuits Chikki హోల్‌సేల్ బిజినెస్ చేయడానికి Investment Partner కావలెను. 8106734546.
NT-331717

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-325893

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-332623

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయిస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083.
NT-331709

PLOT FOR SALE

★75 ఎకరాల గ్రేటర్ కమ్యూనిటీ బిగ్ వెంచర్ నియర్ ఆలేరు యాదాద్రి, రిసార్ట్స్, కాటేజెస్, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, ఎమినిటీస్ ఫ్రీ. Per Sq.yd. 5,000/-మాత్రమే. సంప్ర: 6304274859.
NT-339543

★కలింనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142.
NT-326216

PLOT FOR SALE

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027.
NT-331722

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299.
NT-339550

★Shadnagar Towards Rameswaram Road, Jogammaguda Village, Raikal Highway to 2 Km. 150 Sq.yrds. Plot for Sale. per yard Rs. 8,000/-. Orange County, Aakash. Ph: 9247775531, 9346298584.
NT-326228

★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా... ప్రపంచ పర్యాటక క్షేత్రంగా... మరో న్యూయార్క్‌గా... మహేశ్వరం, కందుకూర్, ముచ్చర్లలో ఇప్పుడు తక్కువ రేట్లలో ప్లాట్లు. Cont: 8008091512.
NT-332631

HMDA PLOTS

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322.
NT-336701

LAND FOR SALE

★ఊటీ (Ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 8 ఎకరాల భూమి, ఇల్లు గెస్ట్‌హౌసెస్ & రిసార్ట్స్ విల్లాలు కట్టుటకు అమ్మబడును. 9500108888.
NT-326226

WANTED

jobs Apply Now!

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్స్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు, జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు All ఏరియాస్. Ph: 9030121804.
NT-339549

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి.
NT-075

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

CHANGE OF NAME

★I, VIJAY KUMAR BASUTKAR NEELA, D/o. Lakshman Rao Jawalker Kishan Rao, R/o. 13-1-223/204, Padma Raaga Apts., BSP Colony, Mothi Nagar, Hyderabad-500 018 have Changed My Name to VIJAY BASUTKAR NEELA for all purposes.
NT-4898

★I, B DANESHWARI, W/o. Midde Narsimha, Resident of 19-5-479/14/1/A, SP Nagar, Kishanbagh, Bahadurpura, Hyderabad-500 064, Telangana State. After My Marriage I have Changed My Name as MIDDE DHANESHWARI.
NT-325793

★JAMAN JYOTHI RAKESH, S/o. Jaman Jyothi Narasing Rao, Aged about 39 years, Occ: Private Service, R/o. H.No. 9-1-333/A/10, Laxmi Nagar, Langer House, Hyderabad, Telangana, have Changed My Minor Son's Name from J.VARUN to J.VIKITH.
NT-332588

★I, ASIYA FATHIMA, W/o. Mohammed Akbar, R/o. 11-1-64/1, Bapu Nagar, Near Chowdi, Saroornagar, Ranga Reddy, Telangana-500 035. Changed My Name and Husband Name as ASIYA FATIMA, W/o. Mohammed Akber.
NT-332589

LOST

★I, D.NAGARJUNA REDDY, S/o. D.Venkat Reedy, R/o. House No. 136, Mythri Sripuram, Pedda Amberpet, Hyderabad have Lost My Original Documents at Hayathnagar 1) Sale Deed No. 3481/2003, issued by Sub-Registrar, Champapet. If found, Call: 9959665770.
NT-332590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మరి "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L.: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రసాద్(ఫైల్)

వెంగళరావునగర్, ఆగస్టు 19: అమీర్‌పేట మైత్రీవనం వద్ద ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ప్రమాదానికి కారణమైన సాఫ్ట్‌వేర్ మహిళా ఉద్యోగినిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఆర్ నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి కథనం ప్రకారం.. బేగంపేటలోని మోతీలాల్ నెహ్రూనగర్‌కు చెందిన ఎం.ప్రసాద్(19) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం మెదక్ చర్చిలో జరిగిన ఓ కార్యక్రమానికి ప్రసాద్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులంతా హాజరయ్యారు. రాత్రి తిరిగి నగరానికి చేరుకున్నారు. రహ్మత్‌నగర్ డివిజన్ కార్మికనగర్‌లో ఉంటున్న మేనమామ ఇంటికి వెళ్లాడు. అక్కడి నుంచి ద్విచక్ర వాహనంపై ఒంటరిగా ఇంటికి బయలుదేరాడు. అర్ధరాత్రి 1.51 గంటల సమయంలో ఎస్ఆర్ నగర్ నుంచి మైత్రీవనం వైపు వస్తుండగా.. వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన కారు ఢీ కొట్టింది. ఈ కారును కొత్తపేట నివాసి అయిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని భావన(31) డ్రైవింగ్ చేస్తున్నట్టు గుర్తించారు. ఆ కారులో మరో ఇద్దరు ఉన్నారు. ఇదిలా ఉండగా.. కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలైన బాధితుడు ప్రసాద్‌ను సమీపంలోని దవాఖానకు తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రమాద సమయంలో మృతుడు హెల్మెట్ ధరించలేదని, ధరించి ఉంటే ప్రాణాలు దక్కేవని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్ఆర్ నగర్ పోలీసులు ప్రమాదానికి కారణమైన భావనను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయం చేయాలంటూ నిరసన

రోడ్డు ప్రమాదంలో ప్రసాద్ మృతి చెందడంతో తమకు న్యాయం చేయాలంటూ మృతుడి తల్లిదండ్రులు యశోద, సాయిలు వారి బంధువులు కలిసి ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. రాఖీ పండుగ రోజు తన సోదరి వద్దకు వెళ్తానని తమ కుమారుడు చెప్పాడని, ప్రమాదం జరిగి తమ నుంచి దూరమవుతాడని అనుకోలేదంటూ విలపించారు. తమకు న్యాయం చేయాలని నిరసన తెలిపారు.

కారు కిందపడి బాలుడి మృతి

దీక్షిత్ (ఫైల్)

బడంగ్‌పేట, ఆగస్టు